కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రభాత వార్త
ఆదివారం 01 ఫిబ్రవరి 2026

## వైకల్యాన్ని అధిగమించి ఉద్యోగం సాధించి యువతకు ఆదర్శంగా సురేష్

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 31 ప్రభాత వార్త



గ్రూప్ 2 పరీక్షా ఫలితాలలో విజయం సాధించి ఏఎస్ఓగా ఎన్నికైన మోత్కూరు సురేష్ కుమార్ ను స్థానిక శ్రీరాముల పేట వీధిలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో సంస్కృతి సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మరియు ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టిడి వరుణ్ కుమార్ రెడ్డిలు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ వైకల్యాన్ని సైతం అధిగమించి గొప్ప సంకల్పంతో రాష్ట్రస్థాయి పోటీ పరీక్షల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడం గొప్ప విజయంగా అభివర్ణించారు. సురేష్ విజయం యువతకు ఎంతో ఆదర్శం అన్నారు. డాక్టర్ టిడి వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైకల్యం ద్వారా ఎదురైన క్లిష్టమైన పరిస్థితులను అధిగమించి గ్రూప్ 2 స్థాయి ఉద్యోగాన్ని సాధించడంతో సంకల్పం ముందర వైకల్యం అడ్డు రాదని సురేష్ నిరూపించారన్నారు. సురేష్ జీవితాన్ని ఒక గొప్ప ప్రేరణ కలిగించే విజయ గాథగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటేరు భాస్కర్ రెడ్డి, ప్రసాద్, గండికోట షేక్షావల్లి, ప్రతాప్స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ లేక
## పెన్షన్ల కోసం పండుటాకుల పాట్లు.

తంబళ్లపల్లె జనవరి 31 ప్రభాతవార్త :

తంబళ్లపల్లె మండలం ముద్దలదొడ్డి (బాలిరెడ్డిగారిపల్లి) పంచాయతీ లోని 22 గ్రామాలకు సెల్ టవర్ లేక ప్రభుత్వ కార్యక్రమాలు నిలిచిపోతున్నాయి. శనివారం పెన్షన్ల పంపిణీ కోసం అధికారులు వృద్ధులను విధి లేని పరిస్థితుల్లో గుట్టలు ఎక్కించి నెట్వర్క్ ఉన్న చోటికి రమ్మని చెప్పడంతో విధి లేని పరిస్థితుల్లో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పెన్షన్ కోసం ముప్పు తిప్పలు పడి గ్రామానికి సుదూర ప్రాంతంలోని గుట్టలు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. సెల్ టవర్ నిర్మాణం చేపట్టాలని గత ఆరు మాసాలుగా స్థానిక టిడిపి రాజంపేట పార్లమెంటు రైతు నాయకుడు వెంకట్ రెడ్డి బృందం ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, జిల్లా కలెక్టర్, నిశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి లకు ఫిర్యాదులు చేశారు. సెల్ టవర్ లేకపోవడంతో పెన్షన్ దగ్గర నుండి ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకం సకాలంలో అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి సెల్ టవర్ నిర్మాణానికి సహకరించాలని టిడిపి రాజంపేట రైతు నాయకుడు వెంకటెడ్డి, స్టోర్ డీలర్ సుధాకర్, ప్రజలు కోరుతున్నారు.

# ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

మదనపల్లె, జనవరి 31 ప్రభాతవార్త :

రహదారుల భద్రతే ప్రజల జీవితాలకు, కుటుంబాలకు రక్ష అని జిల్లా కలెక్టర్ నిశాంత్కుమార్ తెలిపారు. శనివారం మదనపల్లి బైపాస్రోడ్డులో పిపిఆర్ ఫంక్షన్హాలు నందు రవాణాశాఖ ఆధ్వర్యంలో 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు సభలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో 1989నుండి జాతీయ రహదారి భద్రతావారోత్సవాలను జరుపుకుంటున్నామని, రహదారి భద్రతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చాలా శ్రద్ధ పెట్టాయన్నారు. హిట్ అండ్ యాక్సిడెంట్ పథకం 2022కింద హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్లో చనిపోతే రూ.2లక్షలు పరిహారం, గాయాలయిన వారికి రూ.50వేలు పరిహారం ఇవ్వబడుతుందన్నారు. రోడ్డు ప్రమాదంలో కాపాడిన వారికి రూ.25వేలు నగదు బహుమతి ఇస్తున్నారని దీని ద్వారాప్రజల్లో అవగాహన పెరిగి రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని రక్షించేగుణం అలవాటు అవుతుందన్నారు. జిల్లాలో రోడ్డు భద్రతపై విస్తృతస్థాయి అవగాహన కార్యక్రమాన్ని నెలరోజులు పాటు కొనసాగుతున్నా ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఆటోడ్రైవర్లు, కమర్షియల్ వాహన డ్రైవర్లు, ఆర్టీసి డ్రైవర్లు, సాధారణ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాల వల్లే అత్యధికంగా ప్రాణనష్టం జరుగుతోందన్నారు. అన్నమయ్య జిల్లాలో సగటున ఇద్దరు రోడ్డు ప్రమాదాల కారణంగా మృతి చెందుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల వలన ఒకరి నిర్లక్ష్యం వల్ల ఒక్క కుటుంబమే కాకుండా రెండు, మూడు కుటుంబాలు జీవితాంతం బాధపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయడానికి పోలీస్, రవాణాశాఖ, విద్యాసంస్థలు,ఎన్జీఓలు సమన్వయంతో పనిచేస్తున్నారన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్స్పీడింగ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనపై కఠినచర్యలు తీసుకొంటామన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. అనంతరం వివిధ కళాశాలలో నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి వెంకటాద్రి, డిటిఓ కె.ప్రసాద్, ఆర్టీఓ అశోక్ప్రతాప్, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారి దయాకర్, ఎన్జిఓలు, వివిధకళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ చే ప్రశంసాపత్రం అందుకొంటున్న విద్యార్థిని

## జిల్లాలో పరిశ్రమల స్థాపనకు 1414 దరఖాస్తులు

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

మదనపల్లె, జనవరి 31 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

అన్నమయ్య జిల్లాలో గడిచిన 30 రోజుల వ్యవధిలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు, రెన్యూవల్ కొరకు మొత్తం 1414 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ నిశాంత్కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్హాలు నందు జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ విధానంలో ఆయాశాఖల ద్వారా 1393 పరిశ్రమలకు అనుమతులు, రెన్యూవల్ మంజూరు చేశారని 21 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులు అన్నింటిని నిర్దిష్ట గడువులోపు తగిన పరిష్కారం అందించాలని పర్యావరణ పరిరక్షణ, ఫ్యాక్టరీస్శాఖ, గ్రౌండ్ వాటర్ అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ కింద జిల్లాలో ఉత్పాదన రంగాల్లోని 01యూనిట్కు మొత్తం రూ.10.50లక్షల విలువైన రాయితీలు మంజూరుకు కమిటీ ఆమోదం తెలియజేసిందన్నారు. పిఎం ఈజిపిస్కీమ్ ద్వారా 410యూనిట్లకు రూ.8.45కోట్లు మార్జిన్మనీ విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాదిలో పిఎంఈజిపి కింద 131యూనిట్లకు వివిధబ్యాంకుల ద్వారా రుణాలు మంజూరుచేశారన్నారు. పెండింగ్ ధరఖాస్తులను సంబంధిత బ్యాంకు వారు త్వరితగతిన చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సి, ఎస్టి ఔత్సాహిక పారిశ్రామిక వేతల కొరకు అవగాహన సదస్సు నిర్వహించామని జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ క్రిష్ణకిషోర్, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాసమూర్తి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇరువైపులా న్యాయబద్ధంగా తొలగింపు చర్యలు చేపట్టాలి

ప్రొద్దుటూరు జనవరి 31 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘంలోని ఛానల్ 1 కాలువ ప్రారంభపు దగ్గర నుండి అక్రమణలు తొలగించే క్రమంలో ఇరువైపున మార్కింగ్ చేసి నిష్పక్షపాతంగా ముందస్తు నోటీసులు జారీ చేసి తగినంత వ్యవధి ఇచ్చి తదుపరి చర్యలు తీసుకోవాలని చానల్ 1 ప్రాంతం లో నివసిస్తున్న ప్రజలు మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నేరుగా మున్సిపల్ కమిషనర్ కలిసి వినతి పత్రం అందజేశారు. సదరు కాలువ గతంలో అనగా 2011వ సంవత్సరం అప్పటి మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ రామిరెడ్డి ఆధ్వర్యంలో కాలువలపై ఉన్న అక్రమ కట్టడానికి ఇరువైపులా మార్కింగ్ ఇచ్చి కుడివైపు ఉన్నటువంటి కట్టడాలను తొలగించి ఉన్నారని తెలిపారు ఎడమవైపు మార్కింది ఇచ్చిన గాని సదరు కట్టడంలను తొలగించకుండా ప్రస్తుతం మరల కుడి వైపు ఉన్నటువంటి కట్టడాలనే మార్కింగ్ ఇచ్చి సదరు అధికారులు లు మమ్మల్ని ఇబ్బందికి గురి చేస్తున్నారని మొరపెట్టుకున్నారు. గతంలో కూడా తమ ఇళ్లను తొలగించినారని సదరు అధికారులకు వివరించినా వినకుండా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తొలగింపు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు తాము ఇదివరకే ఆస్తి నష్టం కోల్పోయామన్నారు కనుక అధికారులు సర్వే రికార్డుల ప్రకారంగా ఆక్రమించిన కట్టడాలను ఇరువైపున మార్కింగ్ చేసి నిష్పక్షపాతంగా తొలగింపు చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి మోలాలి సుదర్శన దేవి లక్ష్మణ కుమార్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి రహిత సమాజం నిర్మిద్దాం

పీలేరు జనవరి 31 ప్రభాతవార్త:



ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్సీ సిబ్బంది

కుష్టు రహిత సమాజ నిర్మితం అందరి బాధ్యతని, తలుపుల వైద్యాధికారులు డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. "స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా, శనివారం పీలేరు చైతన్య కళాశాల విద్యార్థులకు అవగాహన ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. మైక్రోబ్యాక్టీరియం లెప్రే అనే బాక్టీరియా వల్ల వచ్చే కుష్టువ్యాధి, శరీరం పై స్పర్శ లేని మచ్చలను ప్రధాన లక్షణాలుగా చెప్పవచ్చునని, వైద్యులచే వ్యాధి నిర్ధారణ పిదప అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో యండిటి మందుల చికిత్సతో పూర్తిగా నయమవుతుందని, అవగాహన పెంచుకుని, కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేద్దామని, ఇది అందరి భాద్యతని డాక్టర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. తర్వాత విద్యార్థుల సహకారంతో "స్పర్శ లేని మచ్చలు కుష్టు కావచ్చునని". నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లోకేష్, డిప్యూటీ హెచ్ఇఓ కొండయ్య, పి.హెచ్.ఎన్ కుసుమ, సిహెచ్ఓ అయేష, ఏ.ఎన్.ఎం విజయకుమారి, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన చమర్తి జగన్మోహన్ రాజు

సిద్ధవటం జనవరి 31 ప్రభాతవార్త



మండలంలోని మూలపల్లె గ్రామంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ జగన్మోహన్ రాజు వృద్ధులకు వితంతువులకు పింఛను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజర్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య, రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వీరభద్రుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు, మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్ రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు నాగమునిరెడ్డి నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు చెంచయ్యనాయుడు, రైతు విభాగపు కార్యదర్శి, మల్లు వెంకటసుబ్బారెడ్డి,సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు, జంగాలపల్లె సర్పంచ్ సుబ్బరాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు, రాజారాం, పార్ల శ్రీనివాసులు, జ్యోతి వెంకటసుబ్బారెడ్డి గంగానందరెడ్డి పార్ల రాంప్రసాద్ రామకృష్ణారెడ్డి నాగభూషణం, అయ్యప్ప నాయుడు, తదితర టిడిపి మండల టిడిపి నేతలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో విస్డం స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నందలూరు, జనవరి 31 ప్రభాతవార్త :

నేషనల్ స్టూడెంట్స్ ఇన్నోవేషన్ చాలెంజ్-2026 సీజన్9లో భాగంగా బెంగళూరులో నిన్న నిర్వహించిన ఫైనల్స్‌లో విస్డం స్కూల్ విద్యార్థులు సత్తా చాటారని పాఠశాల కరస్పాండెంట్ వలిమి రాధా తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు వి. మనోజ్ఞ సాయి, ఎస్. షహనాజ్ జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి ద్వితీయ స్థానం సాధించారు. దేశవ్యాప్తంగా 15 టీములు పాల్గొన్న ఈ పోటీల్లో వీరు పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ రీసైక్లింగ్ వినియోగంపై చక్కటి ప్రదర్శన ఇచ్చి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ వలిమి రాధా అభినందించారు.

## వివక్షతను అంతం చేద్దాం గౌరవాన్ని కాపాడుదాం

సదుం జనవరి 31 ప్రభాతవార్త



సమాజంలో కుష్ఠు వ్యాధి పై ఉన్న వివక్షతను అంతం చేద్దాం గౌరవాన్ని కాపాడదాము అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. స్పర్శ కుష్టు వ్యాధి అవగాహనా పక్షోత్సవాలు సందర్భంగా శనివారం జ్యోతిరావ్ పూలె బాలుర గురుకుల పాఠశాల, బలిజవీధి లో చేరుకువారి పల్లి పీహెచ్సి. వైద్యులు డాక్టర్ చరణ్ మరియు గురుకుల ప్రిన్సిపాల్ జయసింహా నాయుడు ఆధ్వర్యంలో అవగాహనా సమావేశాలు నిర్వహించారు. అంతకు ముందు మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులు సమర్పించారు. మహాత్మ గాంధీ వర్ధంతి రోజును కుష్ఠువ్యాధి వ్యతిరేక దినోత్సవముగా నిర్వహించడం జరుగుతుందనీ చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరుకువారి పల్లి పీ. హెచ్. సి. పరిధిలో జనవరి 30నుండి ఫిబ్రవరి 13వరకు కుష్ఠు వ్యాధి వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరము కుష్ఠువ్యాధి ఇంటింటి సర్వేను "వివక్షత ను అంతం చేద్దాం గౌరవాన్ని కాపాడుదాం "అనే తీమ్ తో చేస్తున్నామని తెలిపారు.మన రాష్ట్ర ప్రభుత్వం కుష్ఠు వ్యాధిని నోటిఫిబుల్ వ్యాధి గా గుర్తించడం జరిగిందనీఇప్పటికే పీ. హెచ్. సి. పరిధిలోని లోని 11సచివాలయం లో ఉన్న ఎమ్. ఎల్. హెచ్. పీ లకు ఏ. ఎన్. ఎమ్ లకు మరియు ఆశాకార్యకర్తలకు, కి ప్రచార సామాగ్రి ఇవ్వడం జరిగిందనీ మరియు క్షేత్రస్తాయిలో రానున్న రెండువారాలు అవగాహనా సమావేశములు నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. అనంతరం కుష్ఠువ్యాధి పై అవగాహనా ర్యాలీ మరియు ప్రతిజ్ఞ నిర్వహించడం చేశారు అనంతరం అనుమానిత మచ్చలు గల విద్యార్థులను వంటచేయు గదిని పరిశీలించి వంటచేయు వారిని కూడా పరీక్షించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఫుడ్ హేండిలర్స్ కు అవగాహన కల్పించి భోజనం రుచి చూడటంతో పాటు విద్యార్థులతో కలసి సహాపంక్తి భోజనం చేశారు .విద్యార్థులు కు చేతులు పరిశుభ్రత పై చైతన్యం కలిగించారు.ఈ కార్యక్రమములో సర్పంచ్ ఉషారాణి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జైసింహ నాయుడు, ద్వితీయ వైద్యులు డాక్టర్ గాయత్రి, పర్యవేక్షకులు నీలకంఠ, శికామని ఎమ్. ఎల్. హెచ్. పీ రషీద్,ఏ. ఎన్. ఎమ్.లు హేమలత, కళ్యాణి ఆశాకార్యకర్తలు, గురుకుల పాఠశాల మేల్ నర్స్ ఆశ్రఫ్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ట్రైన్ కిందపడి వ్యక్తికి చేయి రెండు ముక్కలు

ముద్దనూరు, జనవరి 31,ప్రభాతవార్త:



మచిలీపట్నం ధర్మవరం ట్రైన్ కింద శనివారం ఉదయం స్థానిక రైల్వే స్టేషన్లో రైలు నుంచి దిగుతుండగా ప్రమాదవశాత్తు కాళహస్తి గ్రామానికి చెందిన వెంకటరాముడుకు ట్రైన్ కిందపడి చెయ్యి పూర్తిగా తెగి రెండు ముక్కలు అయినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు హుటాహుటిన 108సిబ్బందికి సమాచారాన్ని చేరవేయగా సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని వ్యక్తికి చికిత్స అందిస్తూ ప్రొద్దుటూరు ప్రభుత్వం వైద్యశాలకు తరలించినట్లు సిబ్బంది పేర్కొన్నారు.

## అంబటి రాంబాబు పై ఫిర్యాదు

పుంగనూరు రూరల్ జనవరి 31 (ప్రభాతవార్త)



మాజీ మంత్రి అంబటి రాంబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆయనపై చర్య తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులు శనివారం సాయంత్రం పుంగనూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు నాయుడు పై అంబటి రాంబాబు నోటికి వచ్చిన విధంగా దుర్భాషలాడటం సోషియల్ మీడియాలో రావడం పట్ల తాము స్పందిస్తున్నామని తెలిపారు. అంబటి రాంబాబు పై రాజంపేట పార్లమెంట్ ఐటీడీపీ కార్యదర్శి కుమార్ తెలుగుదేశం నాయకులు చంద్రశేఖర్ ప్రసాద్ గోపికృష్ణ సతీష్ మణికంఠ తదితరులు ఫిర్యాదు చేశారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు పూర్తి సహకారం అందించాలి

బద్వేలు అర్బన్ ,జనవరి 31 ప్రభాతవార్త



నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కే. విజయమ్మ, టీడీపీ నియోజకవర్గ ఇన్ఛార్జ్ కే. రితేష్ రెడ్డి సూచనల మేరకు శనివారం మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల నుంచి పూర్తి సహకారం అందించాలని లంకమల్లేశ్వర స్వామి దేవస్థానం కమిటీ ప్రతినిధులు అధికారులను కోరారు. ఈ మేరకు దేవస్థానం చైర్మన్ బీరం చంద్రశేఖర్ రెడ్డి, బిజీవేముల రామచంద్రారెడ్డిలు అటవీ శాఖ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ వినీత్ కుమార్, బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. మహాశివరాత్రి సందర్భంగా లంకమల్లేశ్వర స్వామి దేవస్థానానికి రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది భక్తులు తరలివస్తారని, వారి సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం, రహదారి సౌకర్యాలు, భద్రత వంటి మౌలిక వసతులను సమగ్రంగా ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ సహకారంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని, భక్తుల సౌకర్యమే లక్ష్యంగా రాబోయే రోజుల్లో మరిన్ని మెరుగైన సదుపాయాలు కల్పిస్తామని ఆలయ కమిటీ ప్రతినిధులు స్పష్టం చేశారు.

## దొంగతనం కేసులో నిందితుడు అరెస్టు

వేంపల్లె:జనవరి 31(ప్రభాత వార్త)



దొంగతనం కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు వేంపల్లె సీఐ టి.నరసింహులు వివరాలు వెల్లడించారు. శనివారం ఉదయం 11.30 గంటల ప్రాంతంలో పట్టణ శివారులోని ఎన్టీఆర్ కూడలి వద్ద నిందితుడు చిక్కోహరి(39) ని పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అనంతరం పులివెందుల కోర్టు ద్వారా రిమాండ్ కు తరలించారు. నిందితుడు చిక్కోహరి స్థానిక రాజారెడ్డి నగర్ కి చెందినవారని, వృత్తి రీత్యా డ్రైవర్ పనిచేస్తున్నట్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే గత రెండు రోజుల క్రితం మండలంలోని కుమ్మరాంపల్లి గ్రామంలో మల్లికార్జున ఇంటి తాళాలను పగలగొట్టి నిందితుడు చిక్కోహరి ఇంట్లో ప్రవేశించి బీరువాలోని బంగారు ఆభరణాలు దొంగలించినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడి వద్ద నుంచి ఓ బంగారు చైను, రెండు ఉంగరాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గతంలో కూడా వేముల పోలిసు స్టేషన్ పరిధిలోని చాగలేరు గ్రామానికి సమీపంలో ఉన్న వినాయకుడి గుడిలో దొంగతనం చేసిన కేసులో ముద్దాయిగా ఉన్నట్లు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రంగరావు, తిరుపాల్ నాయక్, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

బద్వేలు, జనవరి31 (ప్రభాతవార్త):

పోలీసుస్టేషన్లపరిధిలో అసాంఘిక కార్యక్రమాలను, అసాంఘిక శక్తులనునూతన సాంకేతిక వ్యవస్థ ద్వారా పసిగట్టి అసాంఘిక శక్తుల ఆటకట్టిస్తామని జిల్లా ఎస్పీ సచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం బద్వేలు పోలీసుస్టేషనన్ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పాత పోలీసుక్వార్టర్స్ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం పోలీసుస్టేషన్ రికార్డులను పరివీలించారు. ఈ సమావేశంలో పోలీసుస్టేషన్లో సిబ్బంది కొరతను గుర్తించి, సిబ్బంది కొరతను తీర్చేందుకు తక్షణ చర్యలు చేపడతామన్నారు. అలాగే వివిధ సమస్యలపై పోలీసుస్టేషన్కు వచ్చిన వారితో మర్యాదగా నడుచుకోవాలని, ఫ్రెండ్లీపోలిసింగ్లో భాగంగా వారి సమస్యలు పరిష్కరించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యల పై సకాలంలో స్పందించి సమస్య పరిష్కరించడం ద్వారా పోలీసుల పట్ల ప్రజలలో మంచి పేరు సంపాదించుకునేలా సిబ్బంది కృషిచేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అర్బన్, రూరల్ సీఐలు లింగప్ప, క్రిష్ణయ్య, అర్బన్, రూరల్ ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్‌కు ఈ బడ్జెట్‌లోనైనా న్యాయం జరిగేనా?


వేంపల్లి: జనవరి 31 (ప్రభాత వార్త)



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రేపు పార్లమెంటులో ప్రవేశపెట్టబోయే బడ్జెట్లోనైనా ఆంధ్రప్రదేశ్ కు న్యాయం చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ న రెడ్డి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర విభజన సందర్భంగా అన్ని విధాల అభివృద్ధి చెందిన హైదరాబాద్ నగరం తెలంగాణ రాష్ట్రానికి పోయింది కాబట్టి ఆ మేరకు నవ్యాంధ్రకు న్యాయం చేసేటందుకు సోనియా గాంధీ గారి మార్గదర్శకత్వంలో, మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా నవ్యాంధ్రప్రదేశ్‌కు మూడు వరాలు ఇవ్వడం జరిగింది. రాజధానికి గ్రాంట్ రూపంలో నిధులు ఇవ్వాలి. అయినా ఇవ్వలేదు. పోలవరాన్ని సత్వరం పూర్తి చేయాలి. అయినా పూర్తి చేయలేదు. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా కేంద్ర ప్రభుత్వం పైన చెప్పిన అంశాలను, సమస్యలను పరిష్కరించాలని తులసి రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన నంద్యాల కొండారెడ్డి

ప్రొద్దుటూరు జనవరి 31 ప్రభాతవార్త



ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తున్న కూటమి ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే అందులో భాగంగా ప్రొద్దుటూరు నియోజకవర్గం లోని గోపవరం పంచాయతీ పరిధిలో స్థానిక ఒలీవియా స్కూల్ సమీపంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి చేతుల మీదుగా శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు 1 వ తేదీ ఆదివారం కావడంతో లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా శనివారమే కూటమి ప్రభుత్వం పింఛన్లు అందజేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ పేట చంద్రశేఖర్, కడప జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వై.యస్ జబీబుల్లా, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్ కుమార్, బీజేపీ కడప జిల్లా జనరల్ సెక్రటరీ కోనేటి ప్రదీప్ రెడ్డి, జనసేన సుంకర మురళీ, నాయకులు బచ్చల ప్రతాప్, ఆవుల రాజేశ్వర్ రెడ్డి, పొట్టు లక్ష్మిరెడ్డి, ధనియాల ఈశ్వర్ రెడ్డి, పల్లె గురివి రెడ్డి, మల్లెల భాస్కర్, దేసి రెడ్డి గురివి రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, నాగేంద్ర, కుళాయి రెడ్డి, భాష, సుబ్రమణ్యం, దోడియం సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ రమణ, గోపవరం రమణ, శంకర్, అల్తాఫ్, సుధాకర్, గోపవరం సుబ్బారావు, స్టోర్ భాస్కర్, సుదర్శన్, సుబ్బా, సునీల్, ఇనయతులా, కాలే, ఇందిరానగర్ నరసింహ, ఓబులేసు, ప్రసాద్, టీడీపీ రాజుపాలెం మండలం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బయ్యపురెడ్డి నరసింహ రెడ్డి, కట్టమీది రామకృష్ణారెడ్డి, నాగేష్, గురప్ప, మోలాలి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన రితేష్‌రెడ్డి

బద్వేలు, జనవరి 31, ప్రభాతవార్త



గోపవరం మండలం, బేతాయపల్లి పంచాయతీ చిన్న పోలుపల్లి గ్రామంలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రితేష్ రెడ్డి పాల్గొని పెన్షన్లు అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు, లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందజేయడంతో పట్టే వారు ఎదుర్కొంటున్న సమస్యలను అలాగే సచివాలయం ద్వారా అందుతున్న సేవలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జయరాం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామ్మోహన్‌రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కొండయ్య, రామసుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, శంకర్‌రెడ్డి, లగ్గా రమణయ్య, ఎరుకలరెడ్డి, రామచంద్రారెడ్డి, సుధాకర్ నారాయణ, మల్లికార్జున్, పెంచలయ్య, నరసింహ, రఘురాంరెడ్డి, జయరాం, ఓవయ్య, శ్రీను, నాగయ్య, బాల రంగయ్య, బద్వేల్ మండలం క్లస్టర్ ఇంచార్జ్ బిజివేముల రామచంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, టీఎన్‌ఎస్‌ఎఫ్ స్టేట్ కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, తెలుగు యువత కార్యదర్శి బిజివేముల మహేందర్‌రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశుఆరోగ్య శిబిరాల పరిశీలన

చిన్నమండెం జనవరి 31 ప్రభాతవార్త:



మండలంలోని నడిగడ్డ పల్లి గ్రామంలో జరుగుతున్న పశు వైద్య శిబిరాన్ని శనివారం ఉమ్మడి కడప జిల్లా పశు ఆరోగ్య జాయింట్ డైరెక్టర్ సుధాకర్ జాయింట్ డైరెక్టర్ (ప్రొడక్షన్) తనిఖీ చేసారు. అన్నమయ్య జిల్లా పరిధిలోని మండలాల్లో గురు, శుక్ర, శని, వారాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి పశు ఆరోగ్య శిబిరాల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సుమారు 160 పశువులకు అలాగే 38 దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులు త్రాగించారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా పశువైద్యాధికారి గుణశేఖర్ పిళ్ళై, రాయచోటి ఉప సంచాలకులు మాలకొండయ్య ,సంబేపల్లి సహాయ సంచాలకులు శ్రీధర్ రెడ్డి ,టెక్నికల్ వీఏస్ రాయచోటి లక్ష్మీనారాయణ, చిన్నమండెం పశువైద్యాధికారి భాస్కర్, వీరబల్లి పశువైద్యాధికారి గణేష్, మోటకట్ల పశువైద్య సహాయకులు రాంప్రసన్న, చిన్నమండెం పశువైద్య సిబ్బంది అలాగే ప్రజాప్రతినిధులు, పాడి రైతులు పాల్గొనారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే

బద్వేలు,జనవరి 31 , ప్రభాతవార్త



ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఫిబ్రవరి నెలకు సంబంధించిన సామాజిక పెన్షన్లను ప్రభుత్వం ఒకరోజు ముందుగానే శనివారం రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేసింది. ఇందులో భాగంగా పట్టణంలో 29వ వార్డులో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు సచివాలయ సిబ్బంది, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రెవిన్యూ క్లినిక్‌ను సద్వినియోగం చేసుకోండి

సుండుపల్లి, జనవరి 31,ప్రభాతవార్త:

సోమవారం ఉదయం 10 గంటలకు తహసీల్దారు కార్యాలయం పక్కన ఉన్న స్కూల్ గ్రౌండ్ లో సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన ఆధ్వర్యంలో రెవెన్యూ క్లినిక్ నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ మహబూబ్ చాంద్ తెలిపారు కనుక ప్రజలందరూ వారి సమస్యలను రెవెన్యూ క్లినిక్ లో ఇవ్వవలసిందిగా కోరడమైనది. కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలియజేసారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

చిన్నమండెం జనవరి 31 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం చిన్నమండెం మండల వ్యాప్తంగా శనివారం జరిగింది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో పింఛన్లను అందజేశారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మూగి రెడ్డప్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాలలో పార్టీ శ్రేణులు చురుగ్గా పాల్గొన్నాయి. ఈ సందర్భంగా మూగి రెడ్డప్ప మాట్లాడుతూ, పేదల సంక్షేమమే లక్ష్యంగా మంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అక్రంఖాన్. వెంకట్రామి రెడ్డి, రముతుల్లా. మాబ్బాష. ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణ నియామకల్లో ఉద్యోగాలకు ఎంపిక

మదనపల్లి క్రైమ్ జనవరి 31 ప్రభాతవార్త.



పట్టణంలోని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 35 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ ఆర్. గురుప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గురుప్రసాద్ మాట్లాడుతూ బెంగళూరుకు చెందిన ఫస్ట్ సోర్స్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహించిందన్నారు. ఇంటర్వ్యూలో మొత్తం 59 మంది విద్యార్థులు హాజరుకాగా, అందులో ప్రతిభ కనబరిచిన 35 మంది విద్యార్థులను బిజినెస్ ప్రాసెస్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్, ప్రిన్సిపాల్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రమాదేవి, హెచ్‌ఆర్ మేనేజర్ అరుణ్ వలవన్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ మహేష్, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పాదాల కొలతల్లో పొరపాట్లు వద్దు

మదనపల్లెక్రైమ్, జనవరి 31 ప్రభాతవార్త.



రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర-2 పథకం కింద విద్యార్థులకు సరఫరా చేసే షూల విషయంలో అధికారులు, ఉపాధ్యాయులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సమగ్ర శిక్షా జిల్లా అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ (ఏపీసీ) డాక్టర్ అనూరాధ తెలిపారు. శనివారం ఆమె కొత్తవారిపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల పాదాల కొలతలను నమోదు చేసిన రిజిస్టర్లను స్వయంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విద్యార్థుల కొలతలతో సరిపోల్చి చూశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, కొలతలు నమోదు చేసేటప్పుడు గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకూడదని స్పష్టం చేశారు. ఇప్పటికే తప్పుగా నమోదు చేసిన వివరాలను సవరించుకోవడానికి ప్రధానోపాధ్యాయులకు అవకాశం కల్పించారని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాల విద్యార్థుల వివరాలను సరిచూసుకోవాలన్నారు. ఫిబ్రవరి 2వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఎడిట్ ఆప్షన్ ఓపెన్ లో ఉంటుందన్నారు. సమగ్ర శిక్షా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి కరుణాకర్, మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్ రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం మోహన్, వ్యాయామోపాధ్యాయుడు భద్రయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు పరీక్షలు

మదనపల్లె క్రైమ్, జనవరి 31 ప్రభాతవార్త.



టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు ఫిబ్రవరి 18 నుంచి జరగనున్నాయని అన్నమయ్య జిల్లా డీఈవో సుబ్రహ్మణ్యం తెలిపారు. వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డ్రాయింగ్, టైలరింగ్, హ్యాండ్‌లూమ్, లోయర్, హయ్యర్ గ్రేడ్ టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు పరీక్షల షెడ్యూల్ ను ప్రభుత్వం విడుదల చేయటం జరిగిందన్నారు. థియరీ పరీక్షలు ఫిబ్రవరి 18 నుండి ఫిబ్రవరి 21 వరకు ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా నిర్వహించబడతాయన్నారు. ఈ పరీక్షలు వైఎస్ఆర్ కడప జిల్లాలోని 03 ప్రధాన కేంద్రాలలో జరుగుతాయన్నారు. హ్యాండ్‌లూమ్ వీవింగ్ అభ్యర్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 19 నుండి ఫిబ్రవరి 28 వరకు జరుగుతాయన్నారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ అధికారిక వెబ్‌సైట్ లో చూసుకోవాలన్నారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను తీసుకొని సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

## కుష్టు వ్యాధి నివారణకు సమిష్టి కృషితో తరిమికొడదాం

తంబళ్లపల్లె జనవరి 31 ప్రభాతవార్త ః



మండలంలో కుష్ఠువ్యాధి నివారణ కోసం వైద్య సిబ్బందితోపాటు ప్రతి ఒక్కరి సమిష్టి కృషితో తరిమికొడదామని కోసువారిపల్లి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ సాదియా పిలుపునిచ్చారు. శనివారం ఐకెపి కార్యాలయంలో కుష్టి వ్యాధి లక్షణాలు, నివారణోపాయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.హెచ్.పి కీర్తి కుష్టు వ్యాధి మైకో బ్యాక్టీరియా లెప్రే అనే బ్యాక్టీరియా వలన సంక్రమిస్తుందని,తుమ్ములు, దగ్గు వలన ఈ వ్యాధి వ్యాపిస్తుందని చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, నొప్పితో కూడిన నరాలు, కాళ్ల చేతులు బలహీనత, కాళ్ల నుండి చెప్పులు జారిపోవడం పలు లక్షణాలు విసిదీకరించారు. కుష్టు వ్యాధిగ్రస్తులు ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య సిబ్బంది వద్ద మందులు ఉచితంగా పొంది డోస్ కచ్చితంగా వాడితే పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ థామస్ రాజా, ఎంఈఓ త్యాగరాజు, ఎంఎల్‌హెచ్‌పి సిమ్రాన్, మేల్ వర్కర్ కృష్ణా నాయక్, టీ.బి సూపర్వైజర్ రామకృష్ణ, ఏఎన్ఎం ఖతిజా, సిసిలు కత్తి నరసింహులు, ఆదిలక్ష్మి,టిడిపి నాయకులు శివకుమార్, మధు నాయుడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి సంక్షేమ పథకాలే నిరుపేదలకు శ్రీరామరక్ష

### రాష్ట్ర టిడిపి బీసీ ఉపాధ్యక్షుడు తులసీధర్ నాయుడు.

తంబళ్లపల్లె జనవరి 31 ప్రభాతవార్త ః



నేటి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు శ్రీరామరక్షగా నిలిచాయని రాష్ట్ర టిడిపి బీసీ ఉపాధ్యక్షుడు తులసీధర్ నాయుడు కొనియాడారు. శనివారం ఎద్దుల వారి పల్లి పంచాయతీ దళితవాడలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను నాయకులు నరసింహులు నాయుడు, నారాయణలతో కలిసి పంపిణీ చేశారు. మాజీ సీఎం జగన్ పాదయాత్ర కాదు పొర్లు దండాలు పెట్టినా అధికారం పగటి కలలేనన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆశ్రయం కల్పించి సేవలు చేయటం ప్రశంసనీయం

కడప కార్పొరేషన్ జనవరి 31 ప్రభాతవార్త:



కడప నగరంలో ఆజాద్ నగర్ బృందా వృధాశ్రమములో ఆశ్రమ పౌడర్ బాలసుబయ్య సుధరణి ఆధ్వర్యంలో 11వ వార్షికోత్సవం శనివారం వృద్ధుల మధ్య జరిగింది. ఈ కార్య క్రమానికి అధితులుగా మాజీ జీపీ బోగుల గురప్ప, వైఎస్ఆర్‌సీపీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి బేడా బుడగజంగం జిల్లా నాయకులు పస్తం అంజి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మకాం అశోక్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ వెంకట శివారెడ్డి, అడ్వాకెట్ సుబ్బారాయుడు పాల్గొని కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులను కొంతమంది విడిన పడేస్తున్నారు. అలాటివారిని బృందా ఆశ్రమంలో ఆశ్రయం కల్పించి భోజనంతో పాటుగా వసతి సౌకర్యం కల్పిస్తున్న ఆశ్రమ నిర్మానికులు బాల సుబ్బయ్య వారి సతీమణి సుధ రాణిలను ప్రశంసించారు. కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సమూత్స నాయకులు తోటీ లాయర్లు మహిళ నాయకులు వివిధ ప్రాతం నుండి వచ్చిన నాయకులు పాల్గొన్నారు.

## సౌరశక్తితో పనిచేసే డ్యూయల్ కెమెరాల ఏర్పాటు

గాలివీడు, జనవరి 31 ప్రభాతవార్త:



ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు మండలంలోని నూలివీడులో భద్రతా చర్యల్లో భాగంగా సౌరశక్తితో పనిచేసే రెండు డ్యూయల్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు గాలివీడు ఎస్ఐ నరసింహారెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కెమెరాల ఏర్పాటు కోసం నూలివీడు గ్రామానికి చెందిన చిరసాని సురేంద్రరెడ్డి సహకారం అందించారన్నారు. గ్రామంలో నేరాలను అరికట్టడం, ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన చిరసాని సురేంద్రరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు నాయకుడు వెంకటశివారెడ్డి, నూలివీడు మాజీ సర్పంచ్ ఫరీద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఈ క్రాఫ్ బుకింగ్ పరిశీలన

గాలివీడు, జనవరి 31(ప్రభాతవార్త):



మండలంలోని ఎగువగొట్టివీడు గ్రామంలో జిల్లా వ్యవసాయాధికారి జి.శివన్నారాయణ మండల వ్యవసాయాధికారి గౌతమితో కలిసి ఈ క్రాఫ్ బుకింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి ధృవీకరించారు. రైతుల పొలాలను సందర్శించి పంటల వివరాలు, సాగు విస్తీర్ణం, పంట రకం తదితర అంవాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రాఫ్ బుకింగ్ రైతులకు ప్రభుత్వ పథకాలు, నష్టపరిహారం, బీమా తదితర లబ్ధి పొందేందుకు కీలకమని తెలిపారు. కాబట్టి ప్రతి రైతు తమ పంటలను సకాలంలో సరిగ్గా నమోదు చేయించుకోవాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి గౌతమి రైతులకు ఈ క్రాఫ్ బుకింగ్ విధానం, అవసరమైన పత్రాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న టిడిపి నాయకులు అబ్దుల్లా

కడప కార్పొరేషన్ జనవరి 31 ప్రభాతవార్త:



కడప నగరంలో రోడ్లపై తిరుగుతూ ప్రమాదాలకు గురవుతున్న ఆవులను గుర్తించి.. ప్రమాదం బారిన పడకుండా తప్పించేందుకు ఆవుల మెడలో రేడియం స్టిక్కర్లను టిడిపి నాయకులు అబ్దుల్లా వేశారు. ఈ సందర్భంగా అబ్దుల్లా మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఆవుల మెడలలో ఇలా స్టిక్కర్లు వేసామని తెలిపారు. ఆవులు రోడ్లమీద అర్ధరాత్రి పూట తిరగడం వల్ల ప్రమాదవశాత్తు ఆవులు మృతి చెందుతున్నాయని అలా కాకుండా ఉండేందుకు ఆవుల మెడలలో రేడియం స్టిక్కర్ను వేశామని తెలిపారు. ప్రమాదంలో ఆవులు మృతి చెందుతున్నాయని వాటితో పాటు ప్రమాదాలు వల్ల ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని తెలిపారు. ఇలా ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు యువత ముందుకు వచ్చి ఎటువంటి కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు.

## ఇంటి వద్దకే వృద్ధులకు పెన్షన్లు

లక్కిరెడ్డిపల్లి జనవరి 31 ప్రభాతవార్త



ప్రభుత్వంలో వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి ఒకరోజు ముందే పెన్షన్లు ప్రభుత్వ అందిస్తోందని మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదన్మోహన్, మార్కెట్ చైర్మెన్ షఫీ నాయక్‌లు పేర్కొన్నారు. శనివారం మండలంలోని టౌన్, అప్పుగుండయ్య గారిపల్లి, చింతకుంటపల్లి, గంగనపల్లి, గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూడా ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు వృద్ధులకు 4000 రూపాయలు భరోసా ఇచ్చి వెంటనే అమలు చేశారని గత ప్రభుత్వాలు ప్రతీ సంవత్సరం రూ.250 పెంచుకుంటూ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్, మండల కార్యదర్శి అమీర్ భాష, కావలి ఆంజనేయులు, ముక్తార్, అహ్మద్, బిజెపి సీనియర్ నాయకుడు కృష్ణ ,అన్వర్, అహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా : 6గురికి గాయాలు

చౌడేపల్లి, జనవరి 31 ప్రభాతవార్త



మండలంలోని పరికిదొన మార్గంలో గల దొడ్డిగానిదేవళం కోళ్ళఫారాల వద్ద ప్రయాణీకులను తరలించే ఆటో బోల్తా పడి 6గురికి గాయాలు కాగా వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా వుంది. చౌడేపల్లి-పరికిదొన ప్రధాన రహదారిలో పరికిదొన వైపు ప్రయాణీకులను తరలిస్తున్న ఆటో దొడ్డిగానిదేవళం వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. ఈప్రమాదంలో పరికిదొన రెడ్డెప్ప(75), కాటమన్న(45), వెంకటమ్మ(60), లక్ష్మమ్మ(70), గడ్డంవారిపల్లి రమణమ్మ(50), పలమనేరు మండలం కురపల్లి ప్రవీణ్‌కుమార్(7)లకు గాయాలయ్యాయి. మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని స్థానికులు 108సేవల ద్వారా స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఇక్కడ రెడ్డెప్ప, లక్ష్మమ్మల ఆరోగ్య పరిస్థితి విషమించడంతో అదే వాహనంలో మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పర్యావరణ హితుడు సిఎం చంద్రబాబు

చౌడేపల్లి, జనవరి 31 ప్రభాతవార్త



ఈ-సైకిళ్ళనందిస్తున్న రమేష్‌రెడ్డి

ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యావరణ హితుడని మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి) అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో లబ్దిదారులకు ఈ-సైకిళ్ళను పంపిణీ చేసారు. వీటివల్ల ప్రజలకు శరీర, మానసిక ఆరోగ్యంతోపాటు పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు రూపొందించి ప్రజారంజక పాలన అందిస్తుందన్నారు. సిఎం చంద్రబాబు ముందు చూపు వున్న వ్యక్తి అనీ, సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలూ శ్రమిస్తున్నారన్నారు. ఎంపిడిఓ లీలామాధవి, ఎపిఎం సుబ్రమణ్యం, తేదేపా నాయకులు పూల చంద్రమౌళి, పంజానిపల్లి బాబునాయుడు, పవన్‌కుమార్, విజయభాస్కర్‌రెడ్డి, సోము, ప్రభాకర్, అర్జున్‌రాయల్, వెలుగు సిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## స్కూటర్ ఢీకొని బాలికకు గాయాలు

చౌడేపల్లి, జనవరి 31 ప్రభాతవార్త

స్కూటర్ ఢీకొని బాలికకు తీవ్ర గాయాలైన సంఘటన శనివారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. మండలంలోని దుర్గసముద్రం పంచాయతీ గాండ్లపల్లికి చెందిన శ్రావ్య(8) తన తల్లిదండ్రులతో సొంత పనులు నిమిత్తం చౌడేపల్లికి వచ్చి మరలా సొంత గ్రామానికి బస్సులో బయలుదేరింది. చారాల స్టేజీ వద్ద బాలిక దిగి రోడ్డు దాటుతుండగా స్కూటర్ ఢీకొన్నది. ఈప్రమాదంలో బాలిక కాలికి బలమైన గాయమైంది. శ్రావ్యను స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. బాలిక ఆరోగ్య పరిస్థితి విషమించడంతో 108సేవల ద్వారా మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## సదస్సును జయప్రదం చేయండి


ఎడ్యుకేషన్ జనవరి 31 ప్రభాతవార్త :

రాయలసీమ విద్యార్థుల, యువజనల విద్య ఉపాధి హక్కులకై ఉద్యమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్ పిలుపునిచ్చారు. కడప నగరంలో శనివారం పీడీఎస్‌యూ రాయలసీమ ప్రాంతీయ కార్యాలయం ఆవరణంలో గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కె. భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.అంకన్న, జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర మాట్లాడుతూ ఫిబ్రవరి 4 కడప నగరంలో యుటిఎఫ్ భవన్ నందు జరుగు రాయలసీమ ప్రాంతీయ సదస్సు ను జయప్రదం చేయాలని ఈ సదస్సుకు ముఖ్య వక్తులుగా రాయలసీమ ఉద్యమ నేత భూమన్, ఓపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి రాంకుమార్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఇండ్ల ప్రభాకర్, హరికృష్ణ హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో కడప అన్నమయ్య జిల్లా నాయకులు చందు, జస్వంత్, సురేష్, వసుంధర, లావణ్య , కౌసల్య, నవ్య, మోనిక, పావని, శ్రీ విద్య, గాయత్రి, సౌజన్య, మణి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను దూషించిన అంబటిని అరెస్ట్ చేయాలి

### రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య


రాజంపేట, జనవరి 31 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రిని నీచంగా దూషించడమే కాకుండా సభ్య సమాజం అసహ్యించుకొనే విధంగా ఆయన మాతృమూర్తిని సైతం అసభ్య పదజాలంతో మాట్లాడిన మాజీమంత్రి అంబటి రాంబాబును అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమరా నరసయ్య డిమాండ్ చేశారు.వైసిపి క్రిమినల్ మార్కు రాజకీయానికి ఒక పరాకాష్టైన సంఘటన అన్నారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో గత వైయస్సార్ ప్రభుత్వ తప్పిదాన్ని సిట్ నివేదించడంతో ,హిందూ సమాజం మొత్తం వైఎస్ఆర్ పార్టీ అవినీతి వ్యవహారాన్ని తీవ్రంగా ఖండించడంతో దిక్కుతోచనీ వైఎస్ఆర్ పార్టీ ఆంబోతు అంబటి లాంటి వారిని రంగంలోకి దించి ప్రజల్లో శాంతిభద్రతల పరిస్థితి ఏర్పడే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తుందన్నారు. అంతేకాకుండా ఇటీవల వైఎస్ఆర్ పార్టీ మాజీ పార్లమెంట్ సభ్యుడు విజయ్ సాయి రెడ్డి మద్యం వ్యవహారంలో అంతిమ లబ్ధిదారుడు ఎవరనే విషయంలో సిట్ ముందు కీలక సమాచారాన్ని బహిర్గతం చేసినట్లు వార్తలు రావడంతో వైఎస్ఆర్ పార్టీ ఒక వ్యూహం ప్రకారం రాష్ట్రంలో మాజీ మంత్రులను ఆ పార్టీ నాయకులను రెచ్చగొట్టి శాంతి భద్రతల పరిస్థితులు తలెత్తే విధంగా ఆ పార్టీ వ్యవహరిస్తోందన్నారు. చేసిన తప్పుల నుంచి ప్రజలను మభ్యపరచాలని చూడడం వైఎస్ఆర్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు.

## ఉద్యోగుల బత్యం బకాయిల బిల్లులు చెల్లించాలి

సంబేపల్లి జనవరి 31 ప్రభాతవార్త



సంక్రాంతి కానుకగా ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగులకు విడుదల చేసిన 2018, 2019 వ సంవత్సర కరువు బత్యం బకాయిల బిల్లులు చెల్లించాలని ఎన్‌టిఏ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నల్లమల రామానుజులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్బంగా శనివారం ఆయన మాట్లాడుతూ చాలామంది ఉద్యోగులకు తమ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలలోను, CPS ఉద్యోగులకు నగదు రూపంలో జమ కాలేదని అలాంటివారికి తిరిగి బిల్లు పెట్టుకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించాలని, ఇప్పటికే చాలా ఆలస్యం అయినందున వెంటనే 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించి అమలు చేయాలన్నారు. CRMTలు వారి సమస్యలపై ఉద్యమ కార్యాచరణ దిశగా వెళుతున్నందున ప్రభుత్వం వెంటనే వారి ప్రధాన డిమాండ్ లైన మినిమం టైం స్కేల్ అమలుచేసి మిగిలిన వారి న్యాయబద్ధమైన కోర్కెలను పరిష్కరించాలని, చాలాకాలంగా సమగ్ర శిక్షలో పనిచేయుచున్న ఐఈఆర్టీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

సోమల జనవరి 31 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందిస్తున్నట్లు సోమల పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు ఎస్ఎస్ భాష అన్నారు. శనివారం వృద్ధులు వితంతువులకు పెన్షన్లు అందించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అలాగే మండలంలోని 15 పంచాయతీల్లోనూ ఆయా పంచాయతీలోని నాయకుల ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది పెన్షన్లు పంపిణీ కార్యక్రమం పూర్తి చేశారు.

## ఎస్సీల పట్ల వివక్ష చూపితే కఠినమైన చర్యలు

సోమల జనవరి 31 ప్రభాతవార్త



ఎస్సీ ఎస్టీలపై వివక్ష చూపితే వారికి కఠినమైన శిక్షలు పడే అవకాశం ఉందని తాసిల్దార్ మధుసూదన్ అన్నారు. శనివారం తమ్మి నాయనపల్లి పంచాయతీలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. సర్పంచ్ సురేందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. గ్రామస్తులు స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని కోరడంతో పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు గ్రామంలో విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. అలాగే గ్రామ కంఠంలో ఆక్రమణలు ఉన్నాయని వాటిని తొలగించాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్వో రెడ్డమ్మ, గ్రామ కార్యదర్శి మురళీకృష్ణ, రత్నయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మదనపల్లె, జనవరి 31 ప్రభాతవార్త :



పెన్షన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమంటూ తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సుగవాసి ప్రసాద్‌బాబు తెలిపారు. శనివారం ఆయన ఎమ్మెల్యే తనయుడు జునైద్ అక్బరీతో కలసి లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ తులసి రామక్రిష్ణ, జిల్లా కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్, పట్టణ అధ్యక్షులు అరుణ్‌తేజ్, నాయకులు రాటకొండ శ్రీనివాసులునాయుడు, మోహన్‌రెడ్డి, కెవి.నాగరాజు, ఇక్బాల్, కమలామరి క్రిష్ణ, చంద్రమోహన్, పులిమహాలక్ష్మి, రాధ పాల్గొన్నారు.

## తిరుమల లడ్డుపై అపచార ప్రచారాలు మానుకోవాలి

### మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి

మదనపల్లె, జనవరి 31 ప్రభాతవార్త :



పూజలు చేస్తున్న దృశ్యం

పవిత్రమైన తిరుమల లడ్డుపై కూటమి నాయకులు అపచార ప్రచారాలు మానుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు తిరుమల లడ్డుపై చంద్రబాబు గోర అపచారాలు, పరిహార పూజలు కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం నందు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల లడ్డూ తయారీలో ఎలాంటి కల్తీ జరగలేదని సిబిఐ నిగ్గు తేల్చినా కూటమి ప్రభుత్వ నాయకులు లేనిపోని అపచార ప్రచారాలు చేస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల కొండ ఎంతో అభివృద్ది చెందిందన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించిన ఘనత గత వైకాపా ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించలేని కూటమి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో యువజన విభాగ అధ్యక్షులు హర్షవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు ప్రసాద్‌బాబు, శ్రీనివాసులు, సుధాకర్, సీనియర్ నాయకులు వివిఎస్.రెడ్డి, మయూరి రఘునాథరెడ్డి, ఆంజినేయులు, మహేష్, శంకర్‌నాయక్ మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీ

నిమ్మనపల్లె, జనవరి 31 ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లె మండలం ఫిబ్రవరి నెల ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీలో శనివారం జరిగిన పంపిణీల్లో మొదటిస్థానం నిలిచింది. మండలంలో 5వేల మంది పించన్లుకు గానూ 4713 మందికి వివిధ రకాల పించన్లు పంపిణీ చేసి 94శాతంలో నిలిచిందని ఎంపిడిఓ పక్రుద్దిన్‌సాహెబ్, ఏఓ రమేష్‌లు తెలిపారు. మండలంలో ఆయన రాచవేటివారిపల్లె పంచాయితీలో ఆకస్మికంగా తనిఖీలు చేసి వృద్దులకు పించన్లు పంపిణీ చేసి తమ సంతృప్తిని వ్యక్తంచేశారు. గత పదినెలలుగా జిల్లాలో పించన్ల పంపిణీలో మొదటిస్థానంలో నిలించింది. సకాలంలో పించన్లు పంపిణీ చేసిన గ్రామ కార్యదర్శులకు,సచివాలయ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పేదల సేవలో- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

వీరబల్లి జనవరి 31 ప్రభాతవార్త:



మండలంలోని సంఘం వాండ్లపల్లి గ్రామంలోని రాగి మానిదిన్నెపల్లె, వీరబల్లి పంచాయతీలోని ఈడేగ పల్లి, పల్లి,దిగివరాచపల్లి పంచాయతీలోని దిగువ రాచపల్ల, పెద్ద మాదిగ పల్లి లో శనివారం టిడిపి మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు ఆధ్వర్యంలో ఎంపీడీవో జవహర్ బాబు,టిడిపి సీనియర్ నాయకులు రెడ్డెప్పరెడ్డి, సురేంద్ర రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ప్రసాద్ రాజులు కలిసి పింఛన్ దారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం వాండ్లపల్లి మాజీ సర్పంచ్ రామాంజనేయులు, తుమ్మల, రమేష్, రామచంద్ర, శ్రీనివాసులు సురేంద్ర, పవన్, రామ్మోహన్, టిడిపి మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నోరు అదుపులో పెట్టుకోకపోతే తాటతీస్తాం

రాయచోటి జనవరి 31 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకోకపోతే నీ తాటతీస్తాం అని రాయచోటి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గండికోట సుధాకర్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రాయచోటి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆయన టిడిపి కార్యకర్తలతో కలిసి అంబటి రాంబాబు దిష్టిబొమ్మ ను దగ్ధం చేసి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా టిడిపి రాయచోటి రూరల్ మండలం అధ్యక్షుడు గండికోట సుధాకర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబుపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆయన ప్రభుత్వాన్ని కోరారు. 11 సీట్లు వచ్చినా కూడా వైసిపి నేతలకు కనువిప్పు కలిగి వారిలో మార్పు రాలేదన్నారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోకపోతే తాము కూడా సరైన సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. అంబటి రాంబాబు సీఎం చంద్రబాబుకి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు చావాకుల శరత్ కుమార్, ఏఎంసి డైరెక్టర్ మస్తాన్ వలి, టిడిపి నాయకులు మదన్ కుమార్, జాఫర్ అలీ ఖాన్, గుర్రం సుబ్బయ్య నాయుడు, రాజుబాయ్ పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో తొలి గంగజాతరకు సిటిఎం ముస్తాబు

### నేటి నుంచి సిటిఎం జాతర ప్రారంభం... 5 నుంచి ఎద్దుల పరష

**మదనపల్లె, జనవరి 31 ప్రభాతవార్త :** ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే తొలిసారిగా పడమటి ప్రాంతంలోని చిన్నతిప్పసముద్రం (సిటిఎం) లోని శ్రీ నలవీర గంగాభవాని జాతర ఫిబ్రవరి 1 నుండి ప్రారంభమై 5వ తేది వరకు జరగనున్నది. సిటిఎం నలవీరగంగాభవాని జాతర తరువాతే జిల్లాలోని ప్రసిద్ధి చెందిన ప్రముఖ ప్రాంతాల్లో జరుపుకునే గంగజాతరలు ప్రారంభం అవుతాయి. ఈ నెల 1న మూలవిరాటంకు పంచాతాభిషేకం, రాత్రి అమ్మవారి ఆలయ ప్రవేశం ఉంటుంది. 2న సోమవారం అమ్మవారి ఊరేగింపు, 3న రాత్రి తిరుణాల, అమ్మవారి ఊరేగింపు, 4న పగలు తిరునాల ఉంటుందన్నారు. 5వ తేది గురువారం దోపుతిరుణాల, గొప్ప ఎద్దుల పరుష ప్రారంభం అవుతుంది. ఈ జాతరను సిటిఎం, కొత్తవారిపల్లె, పోతబోలు పంచాయితీలతో పాటు కురబలకోట మండలంలోని మట్లివారిపల్లె పంచాయితీ వాసులు ఈ జాతరను ప్రతిఏటా ఘనంగా జరుపుకొంటారు. జాతర జరిగే గ్రామాల్లో ఇండ్లకు సున్నాలు, రంగులు వేస్తున్నారు. జాతర ముగిసిన వెంటనే పెద్దఎత్తున ఎద్దులపరుష జరగనుంది. ఈ పరుషలోనే రైతులు కాడెద్దులను కొనుగోలు, అమ్మకాలు చేయనున్నారు.

**జాతర వివరాలు :**

సిటిఎం నల్లవీరగంగాభవాని జాతరకు గొప్ప చరిత్ర ఉంది. ప్రతి ఏటా మాఘమాసంలోని పౌర్ణమి తరువాత ఈ జాతరను సిటిఎం పరిసర ప్రాంతాల ప్రజలు ఘనంగా జరుపుకొంటారు. ఈ జాతరను విజయవంతం చేసేందుకు సర్పంచ్ ఆనంద పార్థసారథి, ఎంపిపి వెలుగు రెడ్డమ్మ చంద్రా, సర్పంచ్‌లు బండపల్లె ఈశ్వరమ్మ, బోర్‌వెల్ మహేష్, ఆలయ పూజారి శ్రీనివాసులు,, టిడిపి నాయకులు సురేంద్రరెడ్డి, రెడ్డిస్వామి, చల్లా నరసింహులు, బిజెపి రాష్ట్ర నాయకులు కోసూరి కిరణ్, సమావేశమై వైభవంగా జాతరను నిర్వహించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చేపట్టేందుకు చర్యలు తీసుకొంటున్నారు. జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేలా గ్రామంలో చాటింపు వేశారు. బయట ప్రాంతాల్లోని బంధువులు, స్నేహితులు, రాజకీయ నాయకులను జాతరకు ఆహ్వానించారు. జాతరలో ప్రత్యేక ఆకర్షణగా చాందీని బండ్లు దర్శనమివ్వనున్నాయి.

**ఈ జాతర తరువాతనే జిల్లాలో :**

సిటిఎంలోని నలవీర గంగాభవాని జాతర ముగిసిన తరువాతే జిల్లాలో అనేక ప్రాంతాల్లో జాతర జరగడం జరుగుతుంది. ముఖ్యంగా కలిచెర్ల, ముదివేడు, కలికిరి, కోసువారిపల్లె, పుంగనూరు, కనమలో గంగమ్మ, లాభాలగంగమ్మ, పలమనేరు, చిత్తూరు, తిరుపతి, కుప్పం జాతరలు జరుగుతాయి. వేసవి కాలంలో జరిగే ఈ గంగజాతరల ప్రారంభం సిటిఎం జాతరతో ఆరంభం కావడం గర్వించదగ్గ విషయంగా స్థానికులు బావిస్తారు. జాతర సందర్భంగా నలవీర గంగాభవాని ఆలయంను విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. ఈ జాతర ఒక సిటిఎంలోనే కాకుండా చుట్టుపక్కల ఉన్న 18 గ్రామాల్లో ఈ జాతరను ఘనంగా జరుపుకొంటారు. ప్రతి గ్రామం నుండి చాందీని బండ్లు సిటిఎంకు తీసుకొచ్చి ఊరేగింపు చేస్తారు. రాత్రి తిరుణాల, పగలు తిరుణాలకు వేలాది మంది భక్తులు హాజరవుతారు. ముఖ్యంగా సిటిఎం, మిట్టపల్లె, కాశీరావుపేట, పూలోలపల్లి, కొత్తవారిపల్లె గ్రామాల్లో ఈ పండుగను వైభవంగా జరుపుకొంటారు. బయట ప్రాంతాల్లో స్థిరపడిన ప్రతి ఒక్కరూ ఈ జాతరకు హాజరవుతారు. గ్రామాల్లో పండగ సందడి జోరుగా ఉంటుంది. ప్రతి ఇంటి యజమాని జంతు బలి చేసి పదిమందికి వివిధ రకాల వంటలతో వండిపెట్టడం జరుగుతుంది. తొలి జాతర కావడంతో జిల్లాలోనే చెప్పుకునే విధంగా స్థానికులు జరుపుకొంటారు. భారీ ఎత్తున భక్తులు హాజరు కావడంతో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు. జాతర కళ గ్రామాల్లో స్పష్టంగా కనుపడుతోంది.



భక్తులకు దర్శనమివ్వనున్న అమ్మవారు

## అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం



**రాజంపేట, జనవరి 31 ప్రభాతవార్త**

అంబటి రాంబాబును అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన దిష్టిబొమ్మను తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్ధం చేశారు. అంబటిపై విరుచుకుపడ్డారు. ఆగ్రహంతో కట్టలు తెంచుకున్నారు. కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పాత బస్టాండ్‌లో దిష్టిబొమ్మ దగ్ధం చేసి అంబటి కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అసెంబ్లీ ఇన్చార్జి జగన్ మోహన్ రాజు ఆదేశాల మేరకు పార్టీ నాయకులు శనివారం రాత్రి పాత బస్టాండ్ చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలు అసభ్యకరమని టిడిపి నేతలు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ అంబటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితి ఏర్పడిందని, తక్షణమే భేషరతుగా అంబటి రాంబాబు క్షమాపణలు చెప్పాలని టిడిపి నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి దంతం శివప్రసాద్, పార్టీ గ్రామీణ అధ్యక్షుడు మేడికొండ రవికుమార్, మన్నూరు సింగల్ విండో చైర్మన్ సుబ్రహ్మణ్యం, డైరెక్టర్ పరుశురాం, ఊట్కూరు వరదయ్యగారి పల్లె సర్పంచులు మన్నేరు లక్ష్మీ నరసయ్య ,హరి, పార్టీ సీనియర్ నేతలు బాపనయ్య నాయుడు, బాసినేని వెంకటేశ్వర్లు, టెక్స్మో మల్లికార్జున, రాంనగర్ నరసింహ, కరీం, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ,పట్టుదలతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**రాజంపేట, జనవరి 31 ప్రభాతవార్త**



క్రమశిక్షణ ,పట్టుదలతో చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాజంపేట అర్బన్ సిఐ నాగార్జున అన్నారు. శనివారం రాజు హైస్కూల్లో వార్షికోత్సవ వేడుకలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ఎంత కష్టమైనా ఇష్టంతో చదివితే బాగా తలకెక్కుతుందన్నారు. విద్యార్థులు గురువులను గౌరవించాలన్నారు. అంతేకాకుండా తల్లిదండ్రుల ఆకాంక్షలను కూడా నెరవేర్చే బాధ్యత కూడా విద్యార్థులపై ఉందన్నారు. అలాగే తాము చదువుకున్న పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. కష్టపడి ఎంత కష్టమైనా సాధించవచ్చు అన్నారు. అంతకుముందు విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. వార్షికోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. విద్యార్థులు సంతోషంతో సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిఐ బి.నాగార్జున, డాక్టర్ శ్రీహరిని రాజు విద్యాసంస్థల సీఈవో జి.రఘురామరాజు, హెడ్మాస్టర్ మోహన్ రెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ శేషారెడ్డి, హబీబ్ తదితరులు ఘనంగా సన్మానించారు.



## విద్యార్థుల నైపుణ్యత వెలికి తీసేందుకే క్రీడా పోటీలు



**సిద్దవటం, జనవరి 31 ప్రభాతవార్త**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థుల నైపుణ్యత వెలికి తీసిందికే క్రీడా పోటీలు నిర్వహించామని హ్యాపీ కిడ్స్ కరస్పాండెంట్ కుడుముల అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు మండలంలోని ఉప్పరపల్లి సమీపంలోని హ్యాపీ కిడ్స్, ఒలంపియాడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణంలోని ప్లే గ్రౌండ్ గత రెండు రోజుల నుండి క్రీడా పోటీలు ఆసక్తికరంగా శనివారం నాటికి ముగిశాయి ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని వారంలో రెండు రోజులు పాటు విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు క్రీడా పోటీలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు రాబోయే రోజుల్లో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడలు ఆడేందుకు విద్యార్థులను ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు ఈ కార్యక్రమంలో, హెడ్మాస్టర్, శ్రీరాములు,, ప్రిన్సిపల్ షేక్ సర్దార్, వైస్ ప్రిన్సిపల్, శివ జ్యోతి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయస్వామి ఆలయములో ప్రత్యేక పూజలు

**బద్వేలు అర్బన్, జనవరి 31 , ప్రభాతవార్త**



బద్వేల్ పట్టణము తెలుగుగంగ కాలనీ సమీపములో గల శ్రీ దత్త సాయిబాబా ఆలయ ప్రాంగణము నందు వెలసియున్న శ్రీ అనఘా దేవిసమేత దత్తాత్రేయ స్వామి ఆలయము ప్రక్కన నూతనముగా ప్రతిష్ఠించబడిన శ్రీ శనైశ్చరస్వామి వారి ఆలయ మునందు శనివారం"శనిత్రయోదశి " పర్వదినము సందర్భముగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయము 4 గంॱ నుండి శనైశ్చర స్వామి వారికి రుద్రాభిషేకం, పంచామృత అభిషేకము, తైలాభిషేకములు ఎంతో ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12గం" వరకూ విశేషంగా ఆలయమునకు భక్తులు వచ్చి తైలాభిషేకములు, అర్చనలు జరిపించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములలో ఆలయప్రెసిడెంట్ వర్థిబోయినీలక్ష్మీనరసమ్మ, యానాదిరెడ్డి, శారద భక్తులకు అన్నీ వసతులు కల్పించి కార్యక్రమము జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రావు వారి సతీమణి నాగపార్వతి రమాదేవి, యశోద్రమ్మ, రామక్రిష్ణ శర్మ, శంభుప్రసాద్ దంపతులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## గ్రూప్1 ఫలితాల్లో మెరిసిన మదనపల్లె విద్యార్థి

### మున్సిపల్ కమిషనర్‌గా ఎం.ఎస్. తనూజ ఎంపిక

**మదనపల్లెక్రైమ్, జనవరి 31 ప్రభాతవార్త.**



గ్రూప్1 ఫలితాల్లో పట్టణానికి చెందిన తనూజ అద్భుత ప్రతిభ కనబరిచారు. శుక్రవారం వెల్లడైన తుది ఫలితాల్లో ఆమె గ్రేడ్2 మున్సిపల్ కమిషనర్ పోస్టుకు ఎంపికయ్యారు. మదనపల్లెలో ఏసీటీఓగా పనిచేస్తున్న ఎం. శివప్రసాద్, శశికళ దంపతుల కుమార్తె తనూజ చిన్నప్పటి నుంచి విద్యలో టాపర్‌గా రాణిస్తోంది. మున్సిపల్ కమిషనర్ పోస్ట్‌కు ఎంపికైన తన లక్ష్యం మాత్రం ఐఏఎస్ సాధించడమేనని తెలిపింది. ఈ సందర్భంగా తనూజ మాట్లాడుతూ తన విజయం వెనుక తల్లిదండ్రులు, భర్త సాయినాథ్ ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. ప్రస్తుత విజయంతో సంతృప్తి చెందకుండా, సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో విజయం సాధించి ఐఏఎస్ కావడమే తన లక్ష్యమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## లబ్ధిదారుల ఇంటివద్దనే పెన్షన్లు పంపిణీ

### జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్



పెన్షన్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్

**మదనపల్లె, జనవరి 31 ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్లు లబ్ధిదారుల ఇండ్లవద్దకే వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. శనివారం రూరల్ మండలంలోని కొండామర్రిపల్లె పంచాయితీలో జరిగిన ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో బయోమెట్రిక్ ద్వారా లబ్ధిదారుల ఇంటివద్దనే వేలిముద్ర తీసుకొని నగదును లబ్ధిదారులకు ఇచ్చే కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇంటివద్దనే పెన్షన్ అందుతుందా, ఏ రోజు పెన్షన్ అందుతుంది, ఎన్నిగంటల సమయంలో అందుతుంది, ఇంటివద్దకే వచ్చి ఇస్తున్నారా వంటి ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకొన్నారు. గ్రామంలో నీటి సమస్య ఎమైనా ఉందా, ఎన్నిరోజులకు ఒక్కసారి నీటిసరఫరా చేస్తున్నారు విషయాలను అడిగి తెలుసుకొన్నారు. తాగునీటి పైపులైన్లు డ్రైనేజి కాలువల్లో కలవకుండా, లీకేజి లేకుడా సురక్షిత మంచినీటిని ప్రజలకు అందించే విధంగా చూడాలని పంచాయితీ సెక్రటరీ, ఎంపిడిఓలకు కలెక్టర్ ఆదేశించారు.

## సాంప్రదాయబద్ధంగా చండీహోమం

**బోయకొండ(చౌడేపల్లి), జనవరి 31 ప్రభాతవార్త**



ఆలయంలో జరుగుతున్న హోమం

శక్తిక్షేత్రం బోయకొండలో చండీహోమాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పౌర్ణమిని పురస్కరించుకొని లోక కళ్యాణార్థం వేదపండితుడు గోవర్ధనశర్మ ఆధ్వర్యంలో హోమం జరిగింది. వేద మంత్రోచ్ఛరణతో ఆలయం దద్దరిల్లింది. ఉదయాన్నే అమ్మవారికి విశేషాభిషేకం, అలంకరణగావించారు. అనంతరం వేదమండపంలో అమ్మవారి ప్రతిమను ఏర్పాటు చేసి శాస్త్రోక్తగా హోమాన్ని నిర్వహించారు. ఆలయ అధికార, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబటి వ్యాఖ్యలను ఖండించిన రితేష్ రెడ్డి

**బద్వేలు, జనవరి 31, ప్రభాతవార్త**



బద్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రితేష్ రెడ్డి మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబుపై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు అత్యంత అనుచితమైనవిగా, బాధ్యతా రాహిత్యంగా ఉన్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వంటి అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తిని బూతు మాటలతో దూషించడం ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా విరుద్ధమని వారు తెలిపారు. రాజకీయ విమర్శలు హద్దులు దాటితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరని, ప్రజా ప్రతినిధులు తమ మాటల పట్ల సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా విరుద్ధమని తెలిపారు. రాజకీయ విమర్శలు హద్దులు దాటితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరని, ప్రజా ప్రతినిధులు తమ మాటల పట్ల సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని వారు సూచించారు. అంబటి రాంబాబు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, రాష్ట్ర ప్రజలకు మరియు ముఖ్యమంత్రి కి బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**పులివెందుల,జనవరి31, ప్రభాతవార్త :**



పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలోని రమణప్ప సత్రం పాఠశాల భవనంలో ఆదివారం డాక్టర్ విద్యాసాగర్ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పులివెందుల శ్రీరామహాల్ రోడ్డులోని సాయి శ్రీ ఫిజియోథెరపీ వైద్యులు, పులివెందుల ఫిజియోథెరపీ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కే.వి. సాయి కిషోర్ తెలిపారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ సాయి కిషోర్ మాట్లాడుతూ, కడపకు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు విద్యాసాగర్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో ఎముకలకు సంబంధించిన సమస్యలు, మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, మెడ నొప్పులతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రజలకు కూడా ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉంటుం దని, ఖరీదైన వైద్య పరీక్షలు చేయించుకోలేని పేద ప్రజలకు ఇది మంచి అవకాశమన్నారు. ముఖ్యంగా దీర్ఘకాలంగా ఎముకలు, కండరాల నొప్పులతో బాధపడుతున్న వారు ఈ శిబిరానికి తప్పనిసరిగా హాజరై వైద్యుల సలహాలు పొందాలని ఆయన సూచించారు. పులివెందుల ప్రాంత ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని డాక్టర్ కే.వి. సాయి కిషోర్ విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థి దశ నుంచి అన్నిటిలోనూ రాణించాలి

**లక్కిరెడ్డిపల్లి జనవరి 31 ప్రభాతవార్త**




విద్యార్థి దశ నుంచి చదువుతోపాటు అన్నిట్లోనూ రాణించాలని ఎస్సై శోభ పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లి లో మనీషా హైస్కూల్లో ఫేర్వెల్ డే కి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నతనం నుంచి ఇతిహాసాలు రామాయణం భారతంతో పాటు భరతనాట్యం కూచిపూడి ఇతర నాట్యాలు నేర్చుకోవడం వల్ల జీవితంలో అది ఒక పార్ట్ అవుతుందన్నారు. విద్యతోపాటు అన్ని రంగాలు దగ్గర పెట్టుకోవాలని ఆ విద్యార్థులకు సూచించారు. అలాగే కష్టపడి చదివి 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించి కుటుంబాలకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చైతన్య రెడ్డి, డైరెక్టర్ షైనీ, మండల మానవతా ఉపాధ్యక్షుడు పక్కీరయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడి ఉన్న ఇంట సిరుల పంట

**సోమల జనవరి 31 (ప్రభాతవార్త)**



పాడి పశువులు ఉన్న ఇంటిలో సంపదలు కలిగి ఉంటారని సోమల పశుసంవర్ధక శాఖ ఏడి శ్రీనివాసన్ నాయుడు అన్నారు. ఎస్ నడింపల్లి పంచాయతీ కరక మంద, సోమల పంచాయతీ వడ్డిపల్లిలో పశు వైద్య శిబిరాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 250 పశువులకు పిడుదుల నివారణ మందులు వేశారు. అలాగే నట్టల నివారణ మందులు తాపించారు. 75 పశువులకు గర్భకోశ చికిత్సలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారిని చందన ప్రియ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన ఎ.వి.రమణయ్య





**బద్వేల్ అర్బన్ జనవరి 31 ప్రభాతవార్త :** ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన వ్యక్తి అయ్యపు వెంకట రమణయ్య అని గోపవరం మండల విద్యాశాఖ అధికారులు ఎన్.చెన్నయ్య, కె.రఘు రాములు, బద్వేల్ మండల విద్యాశాఖాధికారి డి.ప్రమీలలు పేర్కొన్నారు. శనివారం గోపవరం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అయ్యపు వెంకటరమణయ్య పదవీ విరమణ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కె.సత్యానందరెడ్డి అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 36 సంవత్సరాల కాలం పాటు సుదీర్ఘంగా ఉపాధ్యాయ వృత్తిలో అయ్యపు వెంకట రమణయ్య రాణించారన్నారు. సౌమ్యుడుగా, మృదు స్వభావిగా, వివాద రహితుడుగా పేరు తెచ్చుకున్న రమణయ్య ఎక్కడ పనిచేసినా తనకంటూ గుర్తింపును తెచ్చుకున్నారన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్.సాయి కృష్ణ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జి.వెంకటసుబ్బారెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్, మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె,వి సుబ్బారావు, పద్మావతి మెడికల్ స్టోర్ దర్శి సుబ్బరాజ, యాదాళ్ల కృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ చిన్ని బసవయ్య, లెక్చరర్ చప్పరపు సుబ్బారావు మాట్లాడుతూ రమణయ్య మొదటి నుండి కష్టపడి పనిచేసే మనస్తత్వం కలిగినవాడని, అహర్నిషం పాఠశాల అభివృద్ధిలో తన వంతు పాత్రను పోషించాడన్నారు. పదవి విరమణ పొందిన ఏవి రమణయ్య వారి సతీమణి సుభాషిని దంపతులను పలువురు ఉపాధ్యాయులు వారి బంధుమిత్రులు నాయకులు ఆర్యవైశ్య ప్రముఖులు శాలువా పూలమాలలతో సత్కరించి వారి సేవలను ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాసులు, బి.శేషాద్రి, నాగ ముని రెడ్డి, జి.పెంచలయ్య, వెంకటరామిరెడ్డి, బాల అంకిరెడ్డి, విజయ కుమారి, సుభాష్ చంద్రా రెడ్డి, కరీముల్లా, రమణ రావు, పాఠశాల ఉపాధ్యాయులు పి.వి.కృష్ణారెడ్డి, శివకుమార్, మస్తాన్ వలి, మోజెస్, గురువిరెడ్డి,నాగ సుబ్బయ్య, భోగేంద్ర నాథ్ రెడ్డి, పబ్బతి చక్రపాణి,వురిని సుబ్బారావు, విజయ్ కుమార్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు కుంజేటి సుబ్బారావు,తులసి సుబ్రహ్మణ్యం, పైడిమర్రి సురేష్ బాబు, సుదర్శన్, మాజీ మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి రవి సుదర్శన్, గుడుగుంట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుస్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ

**చాపాడు. జనవరి 31.ప్రభాతవార్త :**



జిల్లాపోలీస్ ఉన్నతాధికారిషెల్కె నచ్చికేత్ విశ్వనాధ్ శనివారం చాపాడు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీచేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి, కేసుల పూర్వపరాలను అరా తీశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ నాగేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై బీటెక్ రవి సత్వర స్పందన

**పులివెందుల, జనవరి 31, ప్రభాత వార్త :**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చొరవ చూపడమే లక్ష్యంగా పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి 'ప్రజాదర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్‌కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, తమ సమస్యలను బీటెక్ రవి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ప్రతి ఒక్కరి సమస్యను శ్రద్ధగా విని పరిష్కరించడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గురువుల ఆశీస్సులు పొందిన గ్రూప్2 విద్యార్థి

**బద్వేలు అర్బన్, జనవరి 31, ప్రభాతవార్త**



ఇటీవల విడుదలైన ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 సర్వీసెస్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చి విజయం సాధించిన బైరారపు రవీంద్ర, తనకు విద్యాబోధ చేసిన గురువులను గౌరవించేందుకు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించారు. కాలువపల్లె పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించిన రవీంద్ర, అనంతరం ట్రిపుల్ ఐటీ ఆర్‌కే వ్యాలీలో ఉన్నత విద్యను పూర్తిచేశారు. 2016 సంవత్సరం నుంచి సివిల్ సర్వీసెస్ లక్ష్యంగా నిరంతర కృషి చేసి, ప్రతిష్ఠాత్మక గ్రూప్-2 సర్వీసులకు ఎంపికైనట్లు తెలిపారు. తన విజయానికి గురువుల మార్గదర్శకత్వమే పునాదిగా నిలిచిందని, వారు నేర్పిన విలువలే తనను ఈ స్థాయికి చేర్చాయని భావోద్వేగంగా తెలిపారు. గతంలో తనకు బోధించి, ప్రస్తుతం పాఠశాలలో సేవలందిస్తున్న బొగ్గుల నరసింహారెడ్డి, సగిలి బాలయ్య, ఆవుల భారతి, పల్లె సారా బ్లెస్సి, షేక్ అనీషా బేగం తదితరలను ప్రత్యేకంగా కలిసి ఆశీస్సులు పొందారు.

## నిజరూప దర్శనంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి

**గోపవరం. జనవరి. 31. ప్రభాతవార్త.**



మండలం వల్లెరవారిపల్లె గ్రామంలో వెలిసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు మాఘ మాసం ఆరంభంతో రెండవ శనివారం శనిత్రయోదశి సందర్భంగా ప్రత్యేక హోమం స్వామి వారికి తైలాభిషేకం నిర్వహించడం జరిగినది, తదుపరి స్వామి అమ్మ వారు వచ్చిన భక్తులకు నిజ రూప దర్శనంలో దర్శనం ఇచ్చారు, శని త్రయోదశి రోజున లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడం వలన ఏలినాటి శని దోషం నవగ్రహ దోషాలు తొలగిపోయి పూర్వజన్మ పితృశాప దోషాలు తొలగి గృహంలో ఉన్నటువంటి నవగ్రహ దోషాలు వాస్తు దోషాలు అన్నీ కూడా తొలగి పోతాయి అని ఋణ బాధలు తిరి ధన ఆకర్షణ శక్తి పెరుగుతుందని నవగ్రహాలన్నీ కూడా లక్ష్మీనరసింహస్వామి ఆధీనంలో ఉంటాయని అందుచేతనే స్వామివారికి తైలాభిషేకం నిర్వహించడం జరిగినది ఆలయ పూజారి తెలిపారు.

## స్పెల్‌బి ప్రోగ్రాంలో విజేతగా నిలిచిన విహిత

**ఒంటిమిట్ట జనవరి 31. ప్రభాతవార్త**




రాష్ట్రస్థాయిలో స్పెల్ బి ప్రోగ్రాంలో ఒంటిమిట్ట మహిళా కళాశాల ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరానికి చెందిన సి. విహిత విజేతగా నిలిచి అవార్డు తీసుకుంది. విజయవాడలో పురస్కారాన్ని అందుకోవడం జరిగింది. రాష్ట్రస్థాయిలో శనివారం నిర్వహించిన స్పెల్ బి గ్రేడ్ 12 ప్రోగ్రాంలో విజేతగా నిలిచి ఈ రోజు ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. విద్యార్థిని సి.విహిత ఒంటిమిట్ట మండలం సాలాబాద్ గ్రామానికి చెందినది. చిన్నారి తల్లిదండ్రులు నరసింహారెడ్డి, ప్రభావతి తమ కుమార్తె స్పెల్ బి ప్రోగ్రాం లో విజేతగా నిలిచినందుకు సంతోష పర్యంతమవుతున్నారు.

## కుట్రలో భాగమే హరి ప్రసాద్‌రెడ్డిపై దాడి

**పీలేరు జనవరి 31 ప్రభాతవార్త:**



కుట్రలో భాగంగానే వైఎస్సార్సీపీ ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ హరిప్రసారెడ్డిపై దాడి చేశారని ఆ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర చక్రధర్ అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2004 నుంచి విద్యార్థి నాయకుడిగా వివిధ స్టూడెంట్ యూనియన్లలో పని చేశారని తెలిపారు. ఎంతో క్రమశిక్షణ కల్గిన నాయకుడుగా ఉంటూ అంచలంచెలుగా రాజకీయ నాయకుడిగా అభివృద్ధి చెందారని తెలిపారు. ఆయన ఉన్నతిని జీర్ణించుకోలేకనే కుట్రతో దాడి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు భువనేశ్వర్ రెడ్డి, పి. ద్వారకనాదరెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి లైట్లు వితరణ

**కురబలకోట జనవరి 31 ప్రభాతవార్త**



కురబలకోట మండలం అంగళ్ళు గ్రామానికి సమీపంలో మల్లయ్య కొండలో వెలసిన శ్రీ అఖండ మల్లేశ్వర స్వామి ఆలయానికి శనివారం కురబలకోట మండలం తెలుగు యువత నాయకులు, అన్నమయ్య జిల్లా బలిజ సేవ సంఘం అధ్యక్షుడు శెట్టి సీతా రాంబాబు ఎల్ఈడి దీపాలు అందజేశారు. మహాశివరాత్రి సందర్భంగా సొంత నిధులతో కొనుగోలు చేసి 15 ఎల్ఈడి విద్యుత్ దీపాలు ఆలయ చైర్మన్ కాకర్ల కృష్ణమూర్తి కి ఆయన అందజేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రామయ్య, రమేష్, గుర్రాలు వెంకటరమణ, రాజన్న తదితరులు పాల్గొన్నారు.